RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 గురువారం12 సెప్టెంబర్ 2024

Digital Edition

# చట్టం తీసుకొస్తా అని చెప్పింది రాహుల్ గాంధే కదా..



**మన సాక్షి గొంతుక డెస్క్**

శాసన సభా సంప్రదాయాన్ని కాపాడే వ్యక్తి కోర్టును అగౌర పరిచేలా మాట్లాడటం సరికాదని టిఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు క్రెడిబిలిటీ కోల్పోతున్నారని వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని కోరేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బుధవారం(సెప్టెంబర్11) అసెంబ్లీ స్పీకర్కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి. వివేకానంద అసెంబ్లీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు.పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్ అనర్హతపై నాలుగు వారాల్లో నివేదిక ప్రకటించాలని ఆ సెంబ్లీ కార్యదర్శిని హైకోర్టు కోరింది. నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వక పోతే సుమోటోగా హైకోర్టు కేసును నమోదు చేస్తామని చెప్పడం జరిగింది. తీర్పు కాపీ రాలేదని.. బై పాస్ చేయొద్దని, తక్షణం యాక్షన్ తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీని కలిశాం. మిగతా ఎడుగురి ఎమ్మెల్యే అనర్హత స్పీకర్ కార్యాలయంలో వుంది. వారిపైన కూడా యాక్షన్ తీసుకోవాలి.. అప్పుడే ప్రజలకు నమ్మకం కలుగుతుంది. మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న వ్యాఖ్యలు ఆశ్చర్యాన్ని కలిగించాయి.సభా సంప్రదాయాన్ని కాపాడే వ్యక్తి కోర్టును అగౌరపరిచేలా మాట్లాడటం సరికాదు. శ్రీధర్ బాబు క్రెడిబిలిటీ కోల్పోతున్నారు. 10 ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. పార్టీ పిరాయించిన రాహుల్ గాంధీ ఏమో వారిపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు. చట్టం తీసుకొస్తా అని చెప్పింది రాహుల్ గాంధే కదా.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. సీఏసీ చైర్మన్ నియామకం సభ నియమావళికి విరుద్ధంగా జరిగింది.

# దుర్మార్గులు చెరువులను ఆక్రమించడం వల్లే వరదలు



**మన సాక్షి గొంతుక డెస్క్**

దుర్మార్గులు చెరువులను ఆక్రమించడం వల్లేవరదలు వస్తున్నాయని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. చెరువులు,నాలాలు కబ్జా చేసిన వాళ్లు స్వచ్ఛంధంగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని,లేదంటే తమ హైడ్రా వాటిని మొత్తం నేలమట్టం చేస్తుందని వార్నింగ్ఇచ్చారు. ఆక్రమణదారులు ఎంత పెద్దవాళ్లైనా వదిలేది లేదనిహెచ్చరించారు.తెలంగాణపోలీస్అకాడమీలోబుధవారం(సెప్టెంబర్11) జరిగిన ఎస్సైల పాసింగ్అవుట్ పరేడ్లోసీఎం పాల్గొన్నారు.సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'చెరువుల ఎస్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాలను రెగ్యులరైజ్ చేసే స్కీమ్ ఏమీ లేదు. డ్రైనేజీ నీటినికలుపుతున్నారు'అని'పోలీసు జాబ్ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు. అది ఒక భావోద్వేగం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోలీసులదే కీలక బాధ్యత. మా ప్రభుత్వం 30 వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చింది. మరో 35 వేలకుపైగా ఉద్యోగాలు ఈ ఏడాది చివరికల్లా ఇస్తాం. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తాం.పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షలపై ఎవరికీ అనుమానాలు లేవు. కేవలం 8 నెలల్లోనే రైతు రుణమాఫీ చేశాం. దుర్మార్గులు చెరువులను ఆక్రమించడం వల్లే వరదలు వస్తున్నాయి. డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నాం. కొందరు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు'అని సీఎం అన్నారు.

# పెద్ద మనసు చాటుకున్న తెలంగాణ పోలీసులు ..

తెలంగాణ పోలీస్ అకాడమీ లో క్రీడా భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్



**మన సాక్షి గొంతుక డెస్క్**

పోలీసు ఉద్యోగుల పట్ల తమ ప్రేమను చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు పోలీస్ ఉద్యోగ సంఘాల నేతలు. ఈ సందర్భంగా వరద బాధితులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి పోలీసు 11,06,83,571 రూపాయలను పోలీసు అధికారుల సంఘం తరపున, డీజీపీ జితేంద్ర ఆధ్వర్యంలో చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ధన్యవాదాలు తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చిన పోలీసులను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో ప్రజలు కకావికలం అయ్యారు. వరదల ధాటికి పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేల మంది నిరాశ్రయులయ్యారు.సర్వం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ, ఇతర ప్రముఖులు ముందుకు వచ్చారు. వరద బాధితుల కోసం భారీగా విరాళాలు ప్రకటించారు. ఈ క్రమంలోనే వరద బాధితుల కష్టాలను చూసి చలించిపోయిన తెలంగాణ పోలీసులు సైతం అంటూ ముందుకు వచ్చారు. తమ ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు.తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతనంగా నిర్మించిన క్రీడా భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన కొంత సేపు పోలీస్ ఉన్నతాధికారులతో షటిల్ ఆడారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీస్ యంత్రంగానికి కావాలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు..

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రజలకు కష్టాలు



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏలేరు కాలువను ఆధునికీకరణ చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. అనంతరం కిర్లంపూడి మండలం రాజుపాలెంలో నిర్వహించిన సభలో మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని, ప్రాజెక్టుల నిర్వహణ సరిగా చేయలేదని విమర్శించారు.ఏలేరు రిజర్వాయర్కు ఒకేసారి 47 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. దీంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. కలెక్టర్ సమయస్ఫూర్తితో నష్టం తగ్గింది. వరదల వల్ల ఈ జిల్లాలో 65వేల ఎకరాల్లో పంట పొలాలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన పంట పొలాలకు హెక్టారుకు రూ.25వేల పరిహారం ఇస్తాం. వరదల వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారికి కొత్త ఇళ్లు నిర్మిస్తాం. వరదల్లో దెబ్బతిన్న ఒక్కొక్క వాహనానికి రూ.10వేలు ఇస్తాం. ఈనెల 17వ తేదీలోపు బాధితులకు పరిహారం అందిస్తాం"అని సీఎం చంద్రబాబు తెలిపారు.ఏలూరు జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను నేడు ఆయన పరిశీలించారు. కొల్లేరు పరివాహక ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు..ఆ తర్వాత ఆయన సీఆర్రెడ్డి కాలేజ్ ఆడిటోరియంలో వరదలకు నష్టపోయిన రైతులు, వరద బాధితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీలోపు నష్ట పరిహారంపై నిర్ణయం తీసుకుంటామని, వరికి మాత్రం ఎకరానికి రూ. 10 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మాణంపై సీరియస్గా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.పోలవరం ప్రాజెక్టు తెలుగుదేశం హయాంలో 72 శాతం పూర్తిచేసామని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరాన్ని ముంచేసారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఇప్పుడు పోలవరం పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో కేంద్రంతో మాట్లాడి రూ. 12 వేల కోట్లు తీసుకువచ్చామన్నారు. త్వరలోనే పోలవరం పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగా తీసుకుంటామని, వరదల వలన సాగునీటి సంఘాల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే అవి వస్తాయని తెలిపారు.

# పాస్ పోర్ట్ కు ఐదేళ్ల పాటు రెన్యువల్..


## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ కు ఊరట

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ కు ఊరట లభించింది.. తన పాస్పోర్ట్ రెన్యువల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు వైఎస్ జగన్.. అయితే, ఐదేళ్ల పాటు పాస్పోర్ట్ను రెన్యువల్ చేయాలని తీర్పు వెలువరించింది హైకోర్టు.. పాస్పోర్ట్ విషయంలో ప్రజాప్రతినిధుల కోర్టు ఏడాదికి పరిమితం చేసిన రెన్యువల్ను ఐదేళ్లకు పెంచుతూ తీర్పు ఇచ్చింది ఏపీ హైకోర్టు..కాగా, పాస్ పోర్ట్ రెన్యూవల్పై విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఏపీ హైకోర్టులో సవాల్ చేశారు వైఎస్ జగన్.. మరోవైపు.. సీబీఐ కోర్టు పాస్పోర్ట్ రెన్యువల్కు ఐదేళ్లు అనుమతిస్తే, విజయవాడ కోర్టు కేవలం ఏడాదికి అంగీకారం తెలిపింది.. ఇక, ఈ పిటిషన్పై హైకోర్టులో ఇప్పటికే ఇరువైపు వాదనలు ముగియగా.. ఈనెల 11న ఈ వ్యవహారంపై నిర్ణయం వెల్లడిస్తామని హైకోర్టు పేర్కొన్న విషయం విదితమే కాగా.. ఈ రోజు తీర్పు వెలువరించింది హైకోర్టు.. పాస్ పోర్ట్ కు ఐదేళ్ల పాటు రెన్యువల్ చేసేలా ఆదేశాలు ఇచ్చింది.. అయితే, విజయవాడ ప్రజా ప్రతినిధులు కోర్టు ఆదేశాలు ప్రకారం 20 వేల పూచీకత్తు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.. మొత్తంగా ప్రజా ప్రతినిధుల కోర్టు ఏడాదికి పరిమితం చేసిన పాస్ పోర్ట్ రెన్యువల్ను ఐదేళ్లకు పెంచుతూ హైకోర్టు తీర్పు వెలువరించడంతో.. వైఎస్ జగన్కు ఊరట లభించింది

# కేంద్ర హోంమంత్రి అమిత్ షా కు నివేదిక



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏపీ, తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ భారీ వర్షాలు, వరదల కారణంగా అనేక ప్రాంతాలు నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ తెలుగురాష్ట్రాల్లో పర్యటించి వరద నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కలిసి ఆ నివేదికను అందజేశారు. ఈ మేరకు శివరాజ్సింగ్ ఎక్స్లో పోస్ట్ పెట్టారు. త్వరలోనే కేంద్ర బృందాలు వరద ప్రాంతాలను పరిశీలిస్తాయని, కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందుతుందని పేర్కొన్నారు.

# వినాయక నిమజ్జనం స్థలం(గుడి చెరువు) పరిశీలన

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్బంగా నిమజ్జన స్థలాని(గుడి చెరువు) సీఐ సాయి రమణ ,ఎస్సై కంకాల సతీష్ కుమార్, నిమర్జనా స్థలాన్ని పరిశీలించడం జరిగింది. నిమజ్జనానికి కావాల్సిన తగిన ఏర్పాట్లను చేసుకోవాలని మరియు నిమజ్జనానికి వచ్చేభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లను చేయాలనీ లైట్లు బారికెట్లు సమకూర్చాలని పంచాయతీ మరియు ఎలక్ట్రికల్, రెవెన్యూ డిపార్ట్మెంట్ లకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్..**



మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గం ఉమ్మడి మద్దూరు మండలంలోని వల్లంపట్ల,బైరాన్ పల్లి, కూటిగల్ , బెక్కల్ గ్రామలలో నిరుపేదలు వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతుండగా, వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధుల దాదాపు 2,00,000 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. 1.వల్లంపట్ల గ్రామంలో: తుమ్మలపల్లి లావణ్య, 2.బైరాన్ పల్లి గ్రామంలో: రంగు 3. కూటిగల్ గ్రామంలో మణెమ్మ,అరె వెంకటయ్య 4. బెక్కల్ గ్రామంలో పొన్నం వెంకటయ్య, గుండె చంద్రమ్మ లకు మంజూరైన చెక్కులను బాధితులకు వారి గ్రామాలలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈకార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మ్యక మల్లేష్,మండల మహిళా అధ్యక్షురాలు గుండేగొని లత మల్లేష్ గౌడ్,వల్లంపట్ల,బైరాన్ పల్లి, కూటిగల్,బెక్కల్ ల గ్రామశాఖ అద్యక్షులు వేల్పుల ప్రకాష్, కొలిపాక ఉపేందర్,బాలరాజు, భాషబోయిన గ్ర శ్రీను, వీర బైరాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, బెక్కల్ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన నర్సిములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరె సాయిలు, కనకయ్య, గందే మల్లేశం,గడ్డం బద్రప్ప, వంగపల్లి భిక్షపతి, బాపురాజు, బండి కృష్ణ, వేణు,రవి, తదితరులు పాల్గోన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది - ఎస్సై సతీష్ కుమార్



మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో వంగ సుదర్శన్ రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపం లో వరసిద్ధి వినాయక నవరాత్రి మహెూత్సవాలు 5 వ రోజు పూజ కార్యక్రమంలో బరిగే విజయ్ స్వర్ణలత దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం విజయ్ స్వర్ణలత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి స్థానిక ఎస్సై కంకల సతీష్ కుమార్ పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నదానం చేసిన దంపతులను అభినందించారు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలన్నారు గణేష్ మండపాల వద్ద ఎవరికి ఇబ్బందులు కలకుండా చూడాలన్నారు యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన కఠిన చర్యలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్ కోనేటి నరేష్ జిట్టా శ్రీకాంత్ జవాన్ పరమేష్ శ్రీరాముల హరి రెడ్డబోయిన నరసింహులు ఆలేటి భాను జంగా సాయికుమార్ మహేష్ దిలీప్ సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భక్తి పార్వశంలో మునిగిపోయిన బాచుపల్లి క్రాంతి నగర్ పలు అపార్ట్మెంట్ల వాసులు....

**మన సాక్షి గొంతుక / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ సురేష్...**



హిందువులు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగలలో ఒకటి అయినా గణేష్ నవరాత్రి వేడుకలు. ఈ సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తిశ్రద్ధలతో తీర్థ నైవేద్యాలతో పూజలు చేసి ఐదో రోజు కావడంతో పలు కాలనీలో మరియు అపార్ట్మెంట్లలో పూజలు అందుకున్న గణనాధుని నిమజ్జనం కార్యక్రమం లో భాగంగా యువకులు మహిళలు మరియు చిన్న పిల్లలు అనే తేడా లేకుండా ఉత్సాహంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా డీజే స్టెప్పులు డాన్సులు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.

# జనగామ గుండ్ల గడ్డ గణేష్ నవరాత్రుల మహెూత్సవం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



పట్టణంలోని గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద గత 33 సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రులు ఘనంగా జరుపుకుంటున్నారు. 28 వార్డులో వార్డు ప్రజలు,పెద్దలు,ప్రముఖులు పిల్లలు కోరిన కోరికలు తీర్చేవాడు కిష్ట బావి దగ్గర స్వచ్ఛమైన దేవుడు అని అవార్డు ప్రముఖులు చెప్తున్నారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నదానం కార్యక్రమం జరిగింది. అన్నదాతలు ఎనగందుల శ్రీనివాస్ రాజు శ్రీలత భూమిక స్వప్నిక పూర్వాన్స్.....కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుజనేని త్రియంబకేష్,చెర్లోజు నవీన్ కుమార్,ఆకుల నరేష్,గోగికర్ శివాజీ,శేషు,శ్రీకాంత్,మిట్టు బొల్లం కార్తీక్,నార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ గణేశుని నిమజ్జనం

**మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 11**




మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని దేశాయిపల్లి క్రాస్ రోడ్డులో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో వెలిసిన గణేషుడు ప్రతిరోజూ విద్యార్థులతో పూజలందుకున్నడు, ఐదవ రోజు గణపయ్య నిమర్జనం వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదు రోజులుగా పూజలందుకున్న గణపయ్య చివరిరోజు ప్రత్యేకమైన పూజలందుకొని గంగమ్మ ఒడిలోకి జేరుకున్నాడు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రహ్లాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు నాగమణి, ప్రావళిక, కృష్ణమ్మ, కల్పనా, సజిదా బేగం, నాగమనిష, పావని, అర్చన పాఠశాల విద్యార్థులు మరియు తదితరులు బాబు, అనంత్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రావు, మాధవి. తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అత్యవసరా సమావేశానికి హాజరైన తాటికొండ మధు

**మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 11..**



జనగామ జిల్లా లోనీ కమిటీ హాల్ లో జరిగిన అత్యవసర సమావేశం నికి వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర కమిటీ యొక్క ఆదేశాల మేరకు రెండు సంవత్సరాలకు ఒక్కసారి జిల్లా కమిటీ నూతనముగా ఏర్పాటు కొరకై జిల్లా మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుంది.., మరియు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది.... ఈనెల అనగా సెప్టెంబర్ 27 2024 శుక్రవారం రోజున స్థానిక జిల్లా హెడ్ క్వార్టర్ జనగామ లో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ యొక్క సక్సెస్ఫుల్ అవ్వడానికి ప్రతి గ్రామం ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో భవన నిర్మాణ రంగాల కార్మిక సోదరులు తరలివచ్చి ఆ యొక్క మహాసభను దిగ్విజయం చేయగలరని మనవి చేస్తూ అదే విధంగా నూతన కమిటీని ఎన్నుకోబడును ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు మరియు రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాస మల్ల కొమురన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు జిల్లా నాయకులు గ్రామ అధ్యక్షులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు "సిపిఐ కే"

**-రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచి హిందు ముస్లింల పేరుతో బిజెపి రాద్ధాంతం**

**-తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో తక్కళ్లపల్లి**



**వరంగల్, సెప్టెంబర్ 11 (మన సాక్షి గొంతుక):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76 వ వారోత్సవాలు బుధవారం వరంగల్ సమీపంలోని బొల్లికుంట సీపీఐ కాలనీ అంబేద్కర్ నగర్ లో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర మహాసభ ఏర్పడి విరోచిత పోరాటాలు చేస్తూ.. 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్ద మొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో



కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లింతగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె బాష్ మియా, జిల్లా నాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ, ఓర్సు రాజు, ఎండి అక్బర్ పాషా, ల్యాదళ్ల శరత్, సుంకరి భవాని, చిట్యాల సువర్ణ, చిరంజీవి, జన్ను రాజు, శంషుద్దీన్, వనం సౌందర్య, ప్రభాకర్, రమేష్, ఎడ్ల రాజు, శ్రీను, కిరణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.